
వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి: ఎమ్మెల్యే బలాల

చాదర్‌ఘాట్, జూలై 30(ఆంధ్రజ్యోతి): ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. చావునీ డివిజన్‌లోని బాగ్ ఎ జహరాలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్య పరీక్షలు చేయించుకుని వైద్య సలహాలు తీసుకున్న వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చావునీ డివిజన్ కార్పొరేటర్ సలాం షాహిద్‌మూన్, డిప్యూటీ ఎంహెచ్‌వో డాక్టర్ టీర్జున్నీసాతో పాటు పలువురు పాల్గొన్నారు.


కమ్యూనిటీహాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

కమ్యూనిటీహాల్ నిర్మాణానికి శంకుస్థాపన

కొత్తపేట, జూలై 30(ఆంధ్రజ్యోతి): కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ పవన్‌కుమార్ సూచించారు. కామినేని చౌరస్తా సమీపంలో గల శివమ్మనగర్ బస్తీలో ఎంపీ నిధులు రూ.20లక్షలతో చేపట్టనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆయన బుధవారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ షరీఫ్, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి : నవజీవన్‌రెడ్డి

హయత్‌నగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): హయత్‌నగర్ డివిజన్‌లోని యశోద ఎన్‌క్లేవ్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలిసి బుధవారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా డివిజన్‌లో అభివృద్ధి పనులను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. అన్ని కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు ఆయన చెప్పారు. కాలనీల్లో చేపట్టే అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో హయత్‌నగర్ డివిజన్ ఏఈ హేమానాయక్, బీజేపీ నాయకుడు సత్యానారాయణ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.


పీపీటీ కిట్లను అందజేస్తున్న కార్పొరేటర్ అరుణాసురేంద్రనాథ్‌యాదవ్

పారిశుధ్య సిబ్బంది ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి

మన్సూరాబాద్, జూలై 30(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య సిబ్బంది పీపీటీ కిట్లను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించాలని నాగోల్ డివిజన్ కార్పొటరేర్ చింతల అరుణాసురేంద్రనాథ్ యాదవ్ సూచించారు. డివిజన్ పరిధిలోని తన నివాసంలో జీహెచ్‌ఎంసీ ద్వారా అందజేసిన పీపీటీ కిట్లను పారిశుధ్య కార్మికులకు బుధవారం ఆమె అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నగర శుభ్రతకు పాటుపడుతున్న పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివని, వారు ఆరోగ్యంగా ఉంటేనే నగరం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఈ రవీందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ జనార్దన్, కార్మికులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ వెంకటేశ్వర్‌రెడ్డి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

వనస్థలిపురం, జూలై 30(ఆంధ్రజ్యోతి): డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. వనస్థలిపురం డివిజన్‌లోని చింతలకుంటలో సీసీరోడ్లు, డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో చేపడుతున్న అభివృద్ధి పనులను వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని త్వరితగతిన చేపట్టాలన్నారు. కాలనీల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఈశ్వరమ్మయాదవ్, కాలనీవాసులు కూరెళ్ల వేములయ్యగౌడ్, కొత్త రవీందర్‌గౌడ్, హరిందర్‌రెడ్డి, గంగిరెడ్డి, కవిత, భాను, చైతన్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


సరూర్‌నగర్‌లో పర్యటిస్తున్న కార్పొరేటర్ శ్రీవాణిఅంజన్, జీహెచ్‌ఎంసీ అధికారులు

సరూర్‌నగర్‌లో మాన్సూన్ స్పెషల్ డ్రైవ్

ఎల్‌బీనగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలన్న లక్ష్యంతో బుధవారం సరూర్‌నగర్ డివిజన్‌లో మాన్సూన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. శుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ, హరిత వాతావరణం, దోమల నివారణ వంటివి చేపట్టనున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆకుల శ్రీవాణిఅంజన్, జీహెచ్‌ఎంసీ శానిటేషన్ జాయింట్ కమిషనర్ మోహన్‌రెడ్డి, జాయింట్ కమిషనర్ కృష్ణకుమారి, ఉపకమిషనర్ సుజాత, శానిటేషన్ డీఈ చందన, సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ ఉపకమిషనర్ గోపాల్‌రావు, ఈఈ శ్రీనివాస్, డీఈ విజయ్, హార్టికల్చర్ ఎస్ఈ సత్యనారాయణ, ఎంటమాలజీ ఏఈ రాంబాబు, యూసీడీ డీపీఓ విక్రాంత్ పాల్గొన్నారు.

కాలనీల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

వనస్థలిపురం, జూలై 30(ఆంధ్రజ్యోతి): కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, కాలనీల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని చైతన్యనగర్‌కాలనీ సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్ అదనపు అంతస్తు, ఎస్కేడినగర్‌లోని ప్రసిద్ధ లక్ష్మీనరసింహస్వామి అలయంలో కళ్యాణ మండపాన్ని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి స్థానిక కార్పొరేటర్ లచ్చిరెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం వైదేహినగర్ నార్త్‌కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కాలనీల అభివృద్ధికి ఎల్లప్పుడు తన సహాయసహకారాలు ఉంటాయన్నారు. ప్రతి ఇంటికి 118 జీవో ద్వారా కన్వీనెన్స్ డీడ్స్‌లను ఇప్పించే బాధ్యత నాదే అని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం వైదేహినగర్ నార్త్‌కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి, చైతన్యనగర్ కాలనీ అధ్యక్షుడు తిప్పర్తి జలంధర్‌రెడ్డి, వైదేహినగర్ నార్త్ కాలనీ అధ్యక్షులు పోగుల రాంబాబు, రాజేందర్‌రెడ్డి, నాయకులు అనిల్‌చౌదరి, సుమన్‌గౌడ్, సతీష్‌గౌడ్, సుధాకర్‌యాదవ్, హనంతరావు పాల్గొన్నారు.


చైతన్యనగర్‌కాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

మిధానీలో నేడు డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం

చంపాపేట, జూలై 30(ఆంధ్రజ్యోతి): ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గురువారం ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు డయల్ యువర్ డీఎం ప్రోగ్రాంను నిర్వహిస్తున్నట్లు కంచన్‌బాగ్‌లోని మిధానీ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ విజయ్‌కుమార్ తెలిపారు.

డిపో పరిధిలోని ఆయా ప్రాంతాల ప్రజలు తమ సమస్యలతో పాటు విలువైన సూచనలు, సలహాలను సెల్ నెంబర్ 9959226139కు ఫోన్ ద్వారా తెలుపాలని డీఎం కోరారు.



ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

● బడంగ్‌పేట్ మునిసిపల్ కమిషనర్ పి.సరస్వతి

సరూర్‌నగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ పాల్గొని మొక్కలు పెంచాల్సిన అవసరం ఉన్నదని బడంగ్‌పేట్ మునిసిపల్ కమిషనర్ పి.సరస్వతి సూచించారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం మునిసిపల్ కార్యాలయం నుంచి గాంధీనగర్ వరకు మునిసిపల్ అధికారులు, సిబ్బంది, డ్వాక్రా సంఘాల మహిళలు, స్థానికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇక్కడి నర్సరీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానికులకు మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పచ్చదనం పెంపొందించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, మొక్కలు నాటి వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ జాన్ కృపాకర్, ఆర్వో వేణుగోపాల్‌రెడ్డి, డీఈఈ వెంకన్న, టీపీవో కిరణ్‌కుమార్, టీఎంసీ మమత, ఆర్పీలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.


ఇంజాపూర్‌లో మొక్కలు పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకుడు ధన్‌రాజ్‌గౌడ్

డ్వాక్రా రుణాలు అందజేత

కార్పొరేషన్ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజ్ ద్వారా మంజూరైన రూ.2కోట్ల విలువైన రుణాలకు సంబంధించిన చెక్కును బుధవారం మునిసిపల్ కమిషనర్ సరస్వతి సంఘాల ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని మహిళలకు సూచించారు.


మొక్కలు పంపిణీ చేస్తున్న మునిసిపల్ కమిషనర్ సరస్వతి

ఇంజాపూర్‌లో వనమహోత్సవం

హయత్‌నగర్ : వనమహోత్సవంలో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ మిధానీ కాలనీలో కాంగ్రెస్ నాయకుడు గుండ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్ బుధవారం మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం మిధానీకాలనీ కమ్యూనిటీహాల్ ప్రాంగణంలో స్థానిక కాలనీవాసులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వర్షాకాలంలో ఒక మొక్కను నాటి దానిని రక్షించాలని కోరారు. పర్యావరణ సమతుల్యం కోసం మొక్కలు నాటాలని అన్నారు. కార్యక్రమంలో కాలనీ గౌరవ అధ్యక్షుడు బత్తుల శంకర్‌గౌడ్, మల్లేల దేవేందర్, గౌడ సంఘం అధ్యక్షుడు పాపయ్యగౌడ్, బిల్ కలెక్టర్ సంపత్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆలయంపై ఇతరుల ఆధిపత్యాన్ని సహించేది లేదు

● పోచమ్మ ఆలయ కమిటీ ప్రతినిధులు

వనస్థలిపురం, జూలై 30(ఆంధ్రజ్యోతి): తమ పూర్వీకుల నుంచి వస్తున్న ఆలయ నిర్వహణపై కొందరు వ్యక్తులు ఆధిపత్యం చెలాయించాలని చూస్తే సహించేది లేదని పోచమ్మ ఆలయం చైర్మన్ బోడ శేఖర్‌ఆనంద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పటేల్‌గూడలోని పురాతన ఆలయమైన పోచమ్మ ఆలయంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శేఖర్‌ఆనంద్ మాట్లాడుతూ తమ పూర్వీకుల కాలంలో స్వయంభుగా వెలసిన పోచమ్మ ఆలయ నిర్మాణంలో భాగంగా దాతల సహకారంతో ఐదేళ్ల క్రితం ఆలయాన్ని పునఃనిర్మాణం చేపట్టామన్నారు. కాగా సమీప కాలనీకి చెందిన కొంతమంది వ్యక్తుల ప్రోద్బలంతో ఓ వ్యక్తి ఆలయ పేరును ఎల్లమ్మ ఆలయంగా మార్చి ఆలయంపై రాజకీయం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. గత కొన్నేళ్లుగా ప్రతి సంవత్సరం బోనాల పండుగను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న బోనాల చెక్కులను సైతం తీసుకుంటున్నామన్నారు. ఎన్నో ఏళ్లుగా ఉన్న అమ్మవారి ఆలయ పేరును రేణుక ఎల్లమ్మ ఆలయంగా మార్చడంతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయని వాపోయారు. ఇటీవల బోనాల పండుగకు ప్రభుత్వం పోచమ్మ ఆలయం పేరుతోనే రూ.22వేల చెక్కును సైతం అందజేసిందని గుర్తు చేశారు. ఇవన్నీ తనకేమి వర్తించవని సదరు వ్యక్తి దేవాదాయ శాఖను పక్కదారి పట్టించి రెండుళ్లుగా ప్రభుత్వ చెక్కులను తీసుకోవడం జరిగిందన్నారు. ఇదే విషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయగా విచారణలో భాగంగా ఆలయానికి వచ్చిన అధికారులు పోచమ్మ దేవాలయంగా నిర్ధారించి, సదరు వ్యక్తి ఆలయంపై రాసిన ఎల్లమ్మ ఆలయం పేరును తొలగించడం జరిగిందన్నారు. కానీ సదరు వ్యక్తి నేటికీ ఆలయంపై ఆధిపత్యం చెలాయించడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ మొక్కును తీర్చుకోవడానికి వచ్చిన వ్యక్తికి ఆలయంపై ఎలాంటి హక్కులుండవని వారు పేర్కొన్నారు. ఇదేవిధంగా తన ప్రవర్తన కొనసాగితే చట్టపరమైన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి దశరథ్, సంయుక్త కార్యదర్శి కొంగరి జంగయ్య, ఇతర కాలనీవాసులు పాల్గొన్నారు.


పోచమ్మ ఆలయం ఎదుట నిరసన చేపడుతున్న ఆలయ కమిటీ ప్రతినిధులు


చీరలు పంపిణీ చేస్తున్న ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్, లయన్స్‌క్లబ్ ఆఫ్ వనస్థలి క్రాంతి ప్రతినిధులు

పారిశుధ్య కార్మికులకు చీరల పంపిణీ

ఎల్‌బీనగర్, జూలై 30(ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్, లయన్స్‌క్లబ్ ఆఫ్ వనస్థలి క్రాంతి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామచంద్రరావు, వనస్థలి క్రాంతి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సాదు కృష్ణకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

మహాకాళి ఆశీస్సులు అందరిపై ఉండాలి

మన్సూరాబాద్, జూలై 30(ఆంధ్రజ్యోతి): మహాకాళి అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్‌గుప్తా కోరారు. శ్రావణ మాస బోనాలను పురస్కరించుకుని నాగోల్ గ్రామంలోని మహాకాళి ఆలయ అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపును మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకులు ఆయన్ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.


శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శాలివాహననగర్ కాలనీలో మహిళలు మెహందీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ చీరకట్టులో తమ చేతులకు పలు రకాల మెహందీ డిజైన్లు వేసుకుని వాటిని ప్రదర్శిస్తూ ఆనందాన్ని పంచుకున్నారు.
- చాదర్‌ఘాట్, ఆంధ్రజ్యోతి


ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరిస్తున్న ఇన్‌స్పెక్టర్ మక్బూల్ జానీ

నాగోల్ ఎస్‌హెచ్‌ఓగా జానీ బాధ్యతల స్వీకరణ

మన్సూరాబాద్, జూలై 30(ఆంధ్రజ్యోతి): నాగోల్ పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్‌గా ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు సైబర్ క్రైం పీఎస్‌లో విధులు చేపట్టిన ఆయన్ను సోమవారం నాగోల్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌ఓగా బదిలీ చేస్తూ రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ నాగోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, స్థానికులు సైతం తమకు సహకరించాలని కోరారు. కాగా ఇది వరకు ఎస్‌హెచ్‌ఓగా ఉన్న ఇన్‌స్పెక్టర్ సూర్యానాయక్ ఆర్థిక నేరాల విభాగానికి బదిలీపై వెళ్లారు.

మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్‌గా శంకర్‌నాయక్



సరూర్‌నగర్: మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ నూతన ఇన్‌స్పెక్టర్‌గా కె.శంకర్‌కుమార్‌నాయక్ నియమితులయ్యారు. మొన్నటిదాకా మహేశ్వరం ట్రాఫిక్ పీఎస్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన ఆయనకు మీర్‌పేట్‌లో పోస్టింగ్ ఇచ్చారు. గతంలో శంకర్‌నాయక్ మీర్‌పేట్‌లో ఎస్ఐగా కూడా పని చేశారు. ఇక ఇప్పటి దాకా మీర్‌పేట్‌లో విధులు నిర్వర్తించిన కీసర నాగరాజును సరూర్‌నగర్ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌గా బదిలీ చేశారు.


ఏడాది కాలం పాటు చైతన్యపురి పోలీస్‌స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న వెంకటేశ్వర్లుకు ఘనంగా వీడ్కోలు పలికిన సిబ్బంది.
- హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు

● టీటీఐ అధికారులు

కొత్తపేట, జూలై 30(ఆంధ్రజ్యోతి): మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ) అధికారులు మద్యం ప్రియులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్ వాహనాల తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడిపి పట్టుబడిన వారిలో 62 మంది మద్యంప్రియులకు 62 మంది కుటుంబ సభ్యుల సమక్షంలో రాచకొండ సీపీ క్యాంపు టీటీఐ లెక్చర్ హాల్‌లో ఇన్‌స్పెక్టర్ ఎస్‌పీఓ అమరవర్ధన్‌రెడ్డి, ఎస్ఐ ఎస్‌పీఓ అల్లూరయ్య బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. వారు ప్రముఖుల సందేశాలను ప్రదర్శిస్తూ వాహన తనిఖీల ప్రాధాన్యతను వివరించారు. మద్యంమత్తులో వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణమవుతోందని వ్యక్తులు తీవ్ర ప్రమాదాలకు గురైతే కుటుంబ సభ్యులు కోలుకోలేని తీవ్ర నష్టాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. టీటీఐ సిబ్బంది రమేష్ కౌన్సిలింగ్‌కు హాజరైన వారికి అవగాహన కోసం వీడియో క్లిప్పులు, పాటలు ప్రదర్శించారు.


మద్యంప్రియులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ఎస్ఐ ఎస్‌పీఓ అల్లూరయ్య

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : రాచపుడి

కొత్తపేట, జూలై 30(ఆంధ్రజ్యోతి): అందరూ ట్రాఫిక్ నిబంధనలు పా టించాలని ప్రమాదాలను నివారించాలని రాచకొండ ట్రాఫిక్ ట్రెయినింగ్ ఇనిస్టిట్యూట్(టీటీఐ) ఇన్‌స్పెక్టర్ రాచపుడి తెలిపారు. బుధవారం టీటీఐ అధికారులు నాగారం, రాంపల్లి ప్రాంతాల్లో 15అవగాహన కార్యక్రమాలు నిర్వహించారన్నారు. నాగారంలో 2 జెడ్పీహెచ్ఎస్‌లు, ఒక అప్పర్ ప్రైమరీ స్కూళ్లు, ఆరు ప్రైవేటు విద్యాసంస్థల్లో మొత్తం 587మంది విద్యార్థులకు విద్యార్థులకు నిబంధనలను పరిచయం చేశారన్నారు. నిబంధనలతో పాటు మోటారు వాహనచట్టం ప్రాధాన్యతను వివరించారని తెలిపారు. వాహనా లు నడిపే వేళ కూడళ్లలో సిగ్నళ్లు, రోడ్డుభద్రత గుర్తులను తెలుసుకోవాల ని, వాహనాలను నడిపే సమయంలో జాగ్రత్తలను సూచించారన్నారు. రోడ్డుభద్రత, హెల్మెట్, సీటు బెల్టు ప్రాధానత, మద్యంమత్తులో వాహనా లు నడిపితే అనర్థాలనూ వివరించారని తెలిపారు. విద్యాలయాల్లో టీటీఐ ఎస్ఐ నర్సింహరావు, ఆర్ఎస్ఐ సంతోష్‌కుమార్, ఏఎస్ఐ సోమ్‌నాథ్ అవగాహన కల్పించారన్నారు. నిబంధనల ప్రాధాన్యత, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కోసం తయారు చేసిన కరపత్రాలను 587మందికి పంపిణీ చేశారన్నారు.


నాగారంలో విద్యార్థులకు నిబంధనలు పరిచయం చేస్తున్న టీటీఐ నర్సింహారావు

ఆపరేషన్ ముస్కాన్ -11 పై అవగాహన

కొత్తపేట, జూలై 30(ఆంధ్రజ్యోతి): చట్టబద్ధమైన వయసు లేని పిల్లలతో పనులు చేయించడం నేరమని రాచకొండ యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్(ఏహెచ్‌టీయూ) అధికారులు సూచించారు. ఎల్బీనగర్ పీఎస్ పరిధిలోని వాసవీ ఆనంద నిలయం బహుళ అంతస్తుల నిర్మాణాల స్థలంలో బుధవారం వారు ఆపరేషన్ ముస్కాన్ -11 ప్రాధాన్యతను, బాలకార్మి క వ్యవస్థ నిర్మూలన, పిల్లల విద్య, క్రమశిక్షణల కోసం బాధ్యతాయుతంగా వ్యవహరించడం తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు వయసున్న పిల్లలతో పనులు చేయించుకోరాదని అలా పిల్లలతో పనిచేయించుకోవడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారు శిక్షార్హులని పేర్కొన్నారు. పిల్లలతో పనులు చేయించడం వారి ఆరోగ్యం, విద్య, భద్రతలకు భంగం కలిగించడమేనని గుర్తించాలన్నారు. బాలకార్మిక(నిషేధం, నియంత్రణ) చట్టం 1986 ప్రకారం 14 ఏండ్ల లోపు వయసు, అంత కంటే తక్కువ వయసు గల పిల్లలను ఏ రకమైన పనుల్లో నియమించరాదని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఏహెచ్‌టీయూ ఎస్ఐలు కే.రాములు, ఎండీ.ఖలీల్ అహ్మద్, చైల్డ్‌లైన్ కేస్ వర్కర్ కే.మహేష్, 300 మంది కార్మికులు పాల్గొన్నారు.


వాసవీ ఆనంద నిలయం భవన నిర్మాణ కార్మికులకు ఆపరేషన్ ముస్కాన్ -11 పై అవగాహన కల్పిస్తున్న ఏహెచ్‌టీయూ అధికారులు

బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి జైలు, జరిమానా

రంగారెడ్డి జిల్లా కోర్టులు : బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన నిందితుడికి 10 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 3వేల జరిమానా విధిస్తూ పోక్సోకోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు. పీపీ కథనం ప్రకారం.. మహ్మద్ ముజాయిద్ ఒక బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించి లైంగికదాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు బాలాపూర్ పోలీసులు కేసునమోదు చేసుకుని నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితుడికి 10సంవత్సరాల జైలుశిక్షతో పాటు రూ.3వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

SUMMONS ISSUED UNDER SECTION 120 OF THE TELANGANA COOPERATIVE SOCIETIES ACT OF 1964.
Present Sri R. Ravi Chander, Assistant Registrar Field, Rajendranagar, O/o JR/DCO) Ranga Reddy District.
ARC NO 10/2024 Date: 24-07-2025

The Eenadu Cooperative Urban Bank Ltd., Chandanagar represented by its Managing Director, H.No. 2-57/4/1, A.K.Plaza, 1st Floor, Chanda Nagar, R.R.District, Hyderabad-50 ..... Plaintiff

And

1.Cheruku Enterprises Represented by Sri C.Srinivas Reddy, S-2, Malyadri Apartments, Road No. 12, Banjarahills, Hyderabad.
2. Sri M.Chinna Redappa, S/o M.Lakshmaiah, Plot No. 591, Vivekanandanagar Colony, Kukatpally, Hyderabad-500072.
3. Sri P.Y.Kondal Rao, Flat No.102, 1st Floor, Plot No. 1-7-121/E/19, Srinivasa Towers, Kamalanagar A.S.Rao Nagar, Hyderabad. ....Defendants

Whereas, the Eenadu Cooperative Urban Bank Ltd., Chandanagar has filed a reference Under Section 71(1) of the TCS Act, 1964 against Cheruku Enterprises and (2) others for the recovery of the amount of Rs. 47,68,648-as on 31-12-2006 with future interest due from the defendants.

You are here by summoned to appear before the undersigned either in person or through advocate on 14-08-2025 at 02-00 PM at the O/o the District Coop. Officer, Ranga Reddy District, 2nd Floor, Integrated District Office Complex, Kongara Kalan, Ibrahimpatnam (M), Ranga Reddy District with out fail.

You are further informed not to leave the premises of this court on the said day of hearing without permission of the undersigned. You are required to be present on the said date of hearing with such documents and witnesses on which you rely to dispute about your liability in this claim.

Take notice that this is a final chance and if you fail to attend the court on the aforesaid date, the claim shall be decided on the basis of the evidence adduced and shall be decided ex-parte.

Take notice that disobedience of summons amounts to punishment under Section 79 of TCS Act 1964.

ISSUED UNDER MY SEAL AND SIGNATURE ON THIS TWENTY FOURTH DAY OF JULY 2025

Arbitrator / Assistant Registrar/field
Rajendranagar O/o the District Cooperative Officer
Ranga Reddy District